ఐటీఐలో ప్రవేశ గడువు పొడిగింపు

సిరిసిల్ల రూరల్, ఆగస్ట్ 14: ఐటీఐ లో మూడో విడత అడ్మిషన్ల దరఖాస్తు గడువును ఈనెల 17 వరకు పొడిగించామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. ఆసక్తిగల వారు http://iti. telanga na. go v. in వెబ్‌సైట్‌లో ఒరిజనల్ ఎ స్సెస్సీ, కుల ధ్రువీకరణ(న్యూ), లోకల్ , స్టడీ, టీసీని ఆన్‌లైన్‌లో పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో అప్లయ్ చేసుకోవాలని సూచించారు.

ఒకరికి గాయాలు

తెలంగాణ చౌక్, ఆగస్టు 14: సిరిసిల్ల సెకండ్ బైపాస్ రోడ్డులో కారు, బైక్ ఢీ కొన్న ఘటనలో ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. శాత్రాజ్‌పల్లికి చెందిన గుడిసె కృష్ణ బైక్‌పై సిరిసిల్ల రెండో బైపాస్ మీదుగా చంద్రంపేటకు వస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన కిరణ్ తన కారులో గంభీరావుపేట మండలం లింగన్నపేటలో తమ బంధువుల ఇంట్లో పెండ్లికి వెళ్లి తిరుగుప్రయాణంలో చంద్రంపేట వద్ద బైక్‌ను ఢీకొట్టాడు. గాయపడ్డ కృష్ణను కరీంనగర్ దవాఖానకు తరలించారు.

లాయర్ల దీక్షల విరమణ

గాంధీ చౌక్, ఆగస్టు 14: సివిల్ కేసు ల్లో పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ సిరి సిల్లలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను బుధవారం విరమించారు. జిల్లా జడ్జి ప్రేమలత ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు న్యాయవాదులతో కోర్టు ఆవరణలో చర్చలు జరిపారు. న్యాయవాదుల డిమాండ్లను వారు అంగీకరించారు. దీంతో దీక్షలు విరమించారు. బార్ అసోసియేషన్ అధక్షుడు సంజీవ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

దాడి కేసులో ఏడాది జైలు

గాంధీ చౌక్, ఆగస్టు 14: దాడి చేసిన కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి రాధిక జైశ్వాల్ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన చెరుకూరి గోపాలకృష్ణరాజు కాళేశ్వరం ప్యాకేజీ పనుల్లో భాగంగా మల్కపేటలో అధికారిగా పని చేసేవారు. అక్కడే టిప్పర్ డ్రైవర్‌గా పని చేసే కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన గంగుల రమేశ్‌ను విధుల నుంచి తొలగించారు. గోపాల కృష్ణరాజుపై కక్ష సాధించిన రమేశ్ 18 డిసెంబర్ 2019న దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కోన రా వుపేట ఠాణాలో కేసు నమోదైంది. ఈ కేసులో కానిస్టేబుళ్లు శంకర్, లతీఫ్ కోర్టులో 8 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా పీపీ లక్ష్మీప్రసాద్ వాదించారు. కేసు పూర్వ పరాలను పరిశీలించిన జడ్జి నేరం రుజువు కావడంతో శిక్ష విధించారు.

కుల పెద్దలపై కేసు

ముస్తాబాద్ ఆగస్టు 14: మండలంలోని బంధనకల్‌లో గ్రామ పెద్ద మనుషులు భూ పంచాయితీ విషయంలో ఓ వ్యక్తిని కుల బహిష్కరణ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గణేష్ బుధవారం తెలిపారు. విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పంచాయితీల పేరిట చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు.

హైడ్రోఫోనిక్స్ సాగుతో అధిక రాబడి

- కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

మాట్లాడుతున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, ఆగస్ట్ 14: అధునాతన సాగు పద్ధతులను అవలంబిస్తూ అన్నదాతలు ఆయా కూరగాయలు, పండ్ల తోటలను సాగు చేసినట్లయితే అధిక రాబడి పొందవచ్చని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. గంభీరావుపేట పీఏసీఎస్‌లో బుధవారం రైతులకు హైడ్రోఫోనిక్స్ సాగు విధానంపై ధాన్ ఫౌండేషన్, కేడీసీసీబీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. హైడ్రోఫోనిక్స్ ద్వారా మట్టి లేకుండా కేవలం అడుగు స్థలంలో నీటితో ఆకుకూరలు, సలాడ్ పంటలు, పండ్లు పండించవచ్చన్నారు. అనంతరం హైడ్రోఫోనిక్స్‌పై జిల్లెల్ల అగ్రీ కాలేజీ లెక్చరర్లు ఏరోఫోనిక్స్ యూనిట్‌ను అమర్చి రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భవ్య, సతీశ్, ధాన్ ఫౌండేషన్ మేనేజర్ మల్లికార్జున్, గజసింగవరం, దమ్మన్నపేట, ముస్తాఫానగర్ రైతులు పాల్గొన్నారు.

బదిలీ లెక్చరర్లకు అభినందన..

గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బదిలీ అయిన అధ్యాపకులను కొండూరి రవీందర్‌రావు అభినందించారు. బుధవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బదిలీపై వెళ్తున్న పిట్ల దాసు, శ్రీవల్లిని కొండూరి సన్మానించారు. విద్యార్థుల సంఖ్య పెంపు కళాశాలకు న్యాక్ గ్రేడ్ తీసుకరావడానికి వారు చేసిన సేవలు మరువలేమన్నారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఉన్నారు.

డెంగ్యూతో తల్లీబిడ్డ మృతి

- నారాయణపూర్‌లో విషాదం
- భార్య మరణవార్త విని గల్ఫ్ నుంచి బయల్దేరిన భర్త

తాళ్లపల్లి శిరీష (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: నారాయణపూర్‌కు చెందిన తాళ్లపల్లి శిరీష (35) ఆమె కడుపులో ఉన్న బిడ్డ డెంగ్యూతో మృతి చెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. శిరీ ష ఈ నెల 7న ప్రసవం కోసం ముస్తాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లింది. ఆమె కు గుండె సంబంధ సమస్యలు ఉన్నట్లు గు ర్తించిన వైద్యులు 12 వరకు అక్కడే ఉంచుకుని ఆరోగ్యం మెరుగుపడక పోవడంతో హైదరాబాద్‌లోని కోఠి హాస్పిటల్‌కు తరలించారు. 13న ప్రసవ సమయంలో కడుపులో ఉన్న బిడ్డతో పాటు, తల్లికూడా మృతి చెందినట్లు చెప్పారు. కానీ శిరీష డెంగ్యూతో మృ తి చెందినట్లు రిపోర్ట్ కూడా వచ్చిందని దా న్ని అధికారులకు పంపినట్లు స్థానికులు చెప్పారు. దీనిపై వైద్యాధికారులను స్పందన కోరగా గుండె సంబంధ సమస్య అంటూ దాటవేశారు. మృతురాలి భర్త చంద్రం బతుకుదెరువు కోసం రూ.3లక్షలు అప్పు చేసి నెలన్నర క్రితం జో ర్దాన్‌కు వెళ్లగా ఇంతలోనే భార్యబిడ్డల మ రణవార్త విన్న చంద్రం గురువారం రా నున్నారు. మృతురాలికి లక్షిత్ వర్దన్(4), పవన్‌కుమార్(18నెలలు) ఉండగా కూతురు కావాలనే కోరిక తీరకుండానే శిరీష మృతి చెందగా బంధువుల రోదనలు మిన్నంటాయి.

భార్యపై దాడి కేసులో ఏడాది జైలు

గాంధీ చౌక్, ఆగస్టు 14: భార్యపై దాడి కేసులో భర్తకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి రాధిక జైశ్వాల్ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు సిరిసిల్లలో చంద్రంపేటకు చెందిన కాపలి రాజుకు జగిత్యాలకు చెందిన లక్ష్మితో 2012లో వివాహమైంది. సంతానం కలుగకపోవడంతో రాజు భార్యను వేధించేవాడు. 26 మే 2019న లక్ష్మిపై దాడి చేశాడు. సంఘటనపై సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేసి రిమాండ్‌కు తరలించారు. కానిస్టేబుళ్లు శంకర్, మహేందర్ కోర్టులో 12 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా పీపీ లక్ష్మీ ప్రసాద్ వాదించారు. కేసు పూర్వ పరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో శిక్ష విధించారు.

విద్యార్థినిపై కోతుల దాడి

కృష్ణశ్రీ

గంభీరావుపేట, ఆగస్టు 14: స్నేహితులు తో కలిసి పాఠశాలకు వెళ్తున్న విద్యార్థినిపై కో తులు దాడి చేసి గాయపర్చిన ఘటన గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. దమ్మన్నపేటలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని కృష్ణశ్రీ బుధవారం స్నేహితులతో కలిసి స్కూల్ ఆవరణ నుంచి తరగతి గదికి వెళ్తున్నది. ఈ క్రమంలో కృష్ణశ్రీ ముఖంతోపాటు కాళ్లపై కోతులు దాడి చేసి తీవ్రంగా గా యపర్చాయి. తోటి విద్యార్థులందరూ కేకలు వేసి, వాటిని తరిమేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విద్యార్థిని తల్లిదండ్రులు వెంటనే పాఠశాలకు చేరుకుని కృష్ణశ్రీని పీహెచ్‌సీకి తరలించి చికిత్స చేయించారు.

విలీన గ్రామాలను పంచాయతీలుగా మార్చాలి

- రగుడులో విలీన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన

నిరసన తెలుపుతున్న ఐక్య వేదిక నాయకులు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 14: సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన ఏడు గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చాలంటూ విలీన గ్రామాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరుబాట పట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ సైతం వీలిన గ్రామాల ప్రజలకు మనోభావాలకు అనుగుణంగా తిరిగి గ్రామ పంచాయతీలుగా చేస్తామని హామీనిచ్చారు. ఆయన చొరవతో మున్సిపల్ కౌన్సిల్‌లోనూ పాలక వర్గం తీర్మానం చేసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. ఇటీవలే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం జిల్లాలోని సిరిసిల్లలో విలీనమైన ఏడు గ్రామాలు, వేములవాడలో విలీనమైన గ్రామాలను తిరిగి పంచాయతీలుగా మార్చాలని సీఎంకు లేఖ రాశారు. ఈనేపథ్యంలో సిరిసిల్ల విలీన గ్రామాల్లో విలీన గ్రామాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో వార్డు ఆఫీస్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. రాబోయే పంచాయతీ ఎన్నికలతో తమ గ్రామాలకు ఎన్నికలు నిర్వహిచాలన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతు

కోనరావుపేట, ఆగస్టు 14: మండలంలో ని మర్తనపేట, నాగారం గ్రామాల మధ్యలో ని ప్రధాన రోడ్డులో గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని నమస్తే తెలంగాణలో 'ప్రమాదకరంగా గుంతలు' అనే శీర్షిక ప్రచురితమైంది. దీంతో పీఆర్ డీఈ భూమేశ్వర్ స్పందించారు. కల్వర్టు వద్ద రోడ్డుపై గుంతల్లో మట్టి పోయించి మరమ్మత్తులు చేయించారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు తొలిగాయి.

నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే వేడుకలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటలకు, తెలంగాణ భవన్‌లో 9:15గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేయనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు.

వేములవాడలో ఘనంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

భారీ జాతీయ జెండాతో విద్యార్థినుల ర్యాలీ

వేములవాడ, ఆగస్టు 14: ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం వేములవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజే పీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కృషిని ,దేశ భక్తి ,దేశ సమకృత ప్రజలలో పెంపొందించే విధంగా సామూహిక జాతీయ గీతాలపన చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని పురవీధుల్లో ప్రదర్శించారు. ఇక్కడ బీజేపీ నాయకులు డాక్టర్ రాధాకిషన్, జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మోటూరి మధు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు , కోల కృష్ణ స్వామి,వివేక్ రెడ్డి, మైలరం శ్రీనివాస్, మామిండ్ల లక్ష్మీరాజం, కొరెపు నరేశ్, సత్యం, నేరెళ్ల సాయికుమార్, అన్నం నర్సయ్య , హరీశ్, సగ్గు రాహుల్ ఉన్నారు.

సిరిసిల్ల బస్ డిపోలో ప్రమాదాల నివారణపై అవగాహన

కలెక్టరేట్, ఆగస్టు 14: టీజీ ఆర్టీసీ సిరిసిల్ల డిపోలో బుధవారం సంస్థ డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనాలు ఓవర్‌టేక్ చేసే సమయంలో మెళకువలు, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రంక్‌న్ డ్రై తో పాటు వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఎస్ఐ ర మేశ్‌ను సన్మానించారు. ఇక్కడ డీఎం ప్రకాశ్‌రా వు, టీఐ 3 రామకృష్ణ, సేఫ్టీవార్డెన్ రాంరెడ్డి ఉన్నారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు..మరొకరికి ఏడేళ్ల జైలు

గాంధీచౌక్, ఆగస్టు 14: హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వేములవాడ మండలం వట్టెంల గ్రామానికి చెందిన బాలరాజు నరసింహారెడ్డి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన బారాజు రాంరెడ్డికి మధ్య భూతగాదాలు ఉండేవి. ఈ క్రమంలో 24 మే 2015 న నరసింహారెడ్డి, కొడుకు మల్లారెడ్డి కలిసి రాంరెడ్డిపై కర్రలతో దాడి చేయగా చికిత్స పొందుతూ తెల్లారి మరణించాడు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ సీఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని ఇద్దరిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో కోర్టు సీఎంవో సిబ్బంది, కానిస్టేబుల్ నరేందర్ కోర్టులో 17 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా పీపీ నర్సింగరావు వాదించి నేరం రుజువు చేయగా జడ్జి మల్లారెడ్డికి జీవిత ఖైదు, నరసింహారెడ్డికి ఏడేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

బర్త్‌డే వేడుకల్లో ఘర్షణ

చందుర్తి, ఆగస్టు 14: జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన విందులో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండలం తిమ్మాపూర్‌లో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బర్త్‌డే వేడుకలు నిర్వహించగా, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ క్రమంలో భూమయ్య, మధు అనే యువకులు ఒకరిపైఒకరు బండరాయి, గడ్డపారలతో దాడి చేసుకున్నారు. భూమయ్యకు తీవ్ర గాయాలు కాగా, జీ మధు, ఆర్ మధుకు స్వల్ప గాయాలయ్యాయి. భూమయ్యను చికిత్స కోసం వేములవాడలోని దవాఖానకు తరలించారు. ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED HEALTH CARE REAL ESTATE TO-LET BUSINESS OFFER EDUCATION

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

★కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. HTR కిసాన్ అగ్రిమాల్, వెంకట్రావుపల్లి, మం॥ బోయినపల్లి, జి॥ రాజన్న సిరిసిల్ల. సెల్: 9866115064.
NTK-000

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME

★I Silam Bhagya Laxmi, R/o. 2-1-39, Jagtial, TG, Have changed my name as SHEELAM BHAGYAMMA W/o. SHEELAM GANGARAM.
TTK-0000

★I, Silam Gangadhar, R/o. 2-4-69, Jagtial, TG, Have changed my name as SHEELAM GANGADHAR S/o. SHEELAM GANGARAM.
TTK-0000

★I, Silam Jamuna, R/o. 2-4-69, Jagtial, TG, Have changed my name as SHEELAM JAMUNA W/o. GANGADHAR.
TTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

దవాఖానలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్

వేములవాడ దవాఖానలో కలెక్టర్ తనిఖీ

రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసిన సందీప్‌కుమార్ ఝా

వేములవాడ, ఆగష్టు 14: వేములవాడ ఏరియా దవాఖానను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వార్డుల్లో కలియదిరిగారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయి, డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగానే చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఓపి విభాగాలను, ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డు, ఫా ర్మసీ, పిల్లల వార్డు, ఐసీయూ, ఎంఐసీయూ. విభాగాలను పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? జ్వర పీడితులు ఉన్నారా? వారికి ఏమైనా పరీక్షలు చేస్తున్నారా ?అని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐపీ వార్డులో జ్వర పీడితులతో మాట్లాడారు. వచ్చిఎన్ని రోజులు అవుతుంది అని అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు, డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ల్యాబ్, కంటి పరీక్షలు, దంత వైద్య, డీఈఐసీ విభాగాలను తనిఖీ చేశారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్ చారి, వైద్యులు అనిల్, దీప్తి ఉన్నారు.

దవాఖానలో మెరుగైన సేవలందించాలి

- అదనపు కలెక్టర్ భీమ్యానాయక్
- కోనరావుపేట పీహెచ్‌సీ తనిఖీ

వైద్యాధికారికి సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

కోనరావుపేట, ఆగస్టు 14: ప్రభుత్వ దవాఖానలో మెరుగైన సేవలందించాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ వైద్యసిబ్బందికి సూచించారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు దవాఖానలోని రికార్డుల న మోదు, రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలని , దవాఖన చుట్టూ ప్రహరీ నిర్మించాలని వైద్యాధికారి వేణుమాధవ్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అయూష్ విభాగాన్ని పరిశీలించారు. ఇక్కడ డీఎంహెచ్‌వో వసంతరావు, పోగ్రాం అధికారి దివ్య, డీపీవో ఉమాదేవి, వైద్యాధికారి వేణుమాధవ్, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు ఉన్నారు.

టీజీబీ సేవలను వినియోగించుకోవాలి

- బ్యాంక్ చైర్మన్ శోభ
- నిజామాబాద్‌లో బ్రాంచ్ ప్రారంభం

బీమా చెక్కు అందజేస్తున్న చైర్మన్ శోభ

కోనరావుపేట, ఆగస్ట్ 14: మారుమూల ప్రాంతాల ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని టీజీబీ చైర్మన్ శోభ పిలుపు నిచ్చారు. మండలంలోని నిజామాబాద్‌లో అధునాతన భవనంలోకి మార్చిన టీజీబీ బ్రాంచ్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డా రు. మహిళలకు 35శాతం ఎస్‌హెచ్‌డీ, రైతులకు 30శాతం పంట రుణాలు, వ్యా పార రుణాలు అందిస్తున్నామన్నారు. అనంతరం కొండాపూర్‌కు చెందిన ఖాతాదారు వడ్నాల రేణుక ఇటీవల ఆనారోగ్యతంతో మృతిచెందగా, బ్యాంక్ ద్వారా వచ్చిన రూ.2లక్షల బీమా చెక్కును భర్త మహేశ్‌కు అందజేశారు. డీఆర్డీవో శేషాద్రి, రీజినల్ మేనజర్ రాజనరేంద్ర, ఎల్‌డీఎం మల్లీకార్జున్, జగిత్యాల రీజనల్ ఎస్ఎంఓ కిరణ్, ఎస్ఎంబీ లక్ష్మీనారాయణరెడ్డి, మేనజర్ ఆకారం శ్రీనివాస్ ఉన్నారు.

బుగ్గతండాలోని అడవి బుగ్గి

గడ్డిమందు పిచికారీతో మాడిన మొక్కలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: బుగ్గరాజేశ్వర తండాలో అటవీశాఖ అధికారులు ఇటీవల పెట్టిన ప్లాంటేషన్‌ను దుండగులు గడ్డిమందు కొట్టి బుగ్గి చేశారు. ఈ ఘటన బుధవారం వెలుగు చూసింది. గతంలో కొందరు అటవీభూమి కబ్జాకు యత్నించగా అటవీ అధికారులు కొందరిపై కేసులు నమోదు చేసి భవిష్యత్తులో చేయకుండా హెచ్చరికలు జారీ చేశారు. సు మారు 10 హెక్టార్లలో ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. కాగా దుండగులు అక్కడున్న మొత్తం మొక్కలను నాశనం చేసే యత్నంలో భాగంగా గడ్డిమందు కొట్టారు. దీనిపై డిప్యూటీ రేంజర్ మోహన్‌లాల్‌ను వివరణ కోరగా గతంలో ప్లాంటేషన్ చేసిన మొక్కలను ధ్వంసం చేయగా తిరిగి జూలైలో నాటామని, అవికూడా పీకేశారని అక్కడున్న ప్రాంతమంతా గడ్డి మందు కొట్టినట్టు గమనించామని దుండగులెవరో గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాలుడిపై కుక్క దాడి ఘటనలో ముగ్గురికి మెమోలు

చందుర్తి, ఆగస్టు14: బండపల్లి గ్రామంలోని ఒకటో అంగన్‌వాడీకేంద్రంలో మంగళవారం బాలుడు అరుష్‌పై కుక్క దాడి చేసి గాయపర్చింది. ఈ ఘటనపై బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో సౌందర్య విచారణ చేపట్టారు. గ్రా మంలోని బాలుడి ఇంటికెళ్లి పరామర్శించారు. విచారణ అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయా లచ్చవ్వకు మెమోలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఇక్కడ ఏసీడీపీవో సుచరిత, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట స్కూల్‌లో 'అవ్వాతాతలకు ఉత్తరాలు'

ఉత్తరాలను చూపుతున్న విద్యార్థినులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచే లక్ష్యంతో అవ్వాతాతలకు ఉత్తరాలు రచన కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. 25 మంది విద్యార్థులు అవ్వా తాతలకు రాసిన ఉత్తరాలను మ్యాజిక్ చాప్లిన్ చొక్కాపు వెంకటరమణ పేరిట ముద్రించిన ప్రత్యేక కవర్‌లో పోస్టు చేయనున్నట్లు హెచ్ఎం మనోహరచారి తెలిపారు. ఇక్కడ కార్యశాల కన్వీనర్లు బీక్కునాయక్, నర్ర అంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు హనుమాండ్లు, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, గోపి, రాజమల్లు, ఇబ్రహీం, శ్రీకాంత్, శ్రీశైలపతి, రాజు, రమేశ్ ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది సేవలు కీలకం

వేములవాడ, ఆగస్టు 14:పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది సేవలు కీలకమని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. బుధవారం మున్సిపల్ ఆఫీసులో విధులు నిర్వహించే పారిశు ధ్య కార్మికులు మహిళలు, పురుషులు దా దాపు 140 మందికి నూతన వస్త్రాల ను అందజేసి మాట్లాడారు. కరోనాలాం టి పరిస్థితులలోనూ నిత్యం ప్రజల కోసం పనిచేశారని గుర్తు చేశారు. కార్యక్రమం లో కమిషనర్ అన్వేశ్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు నరాల శేఖర్, గోలి మహేశ్, సిరిగిరి రాంచందర్, ఇప్పపూ ల అజయ్, మేనేజర్ సంపత్‌రెడ్డి, శానిటరీ ఇన్‌చార్జి ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థి చదువుకు సాయం

వేములవాడ, ఆగస్టు 14: వేములవాడకుకి చెందిన ఆ